

పెద్దకథ

# ఈకర్ సెక్షన్లు

సదానంద్ శారద

ఈరడి చేతిలో గొడుగు వుంది.

ఆ గొడుగు కింద ఈరడి తల లేదు.

చిన్నయ్య దొర తల వుంది......

బావి గట్టు మీద నిల్చొని పొలాలు చూసుకుంటున్నాడు చిన్నయ్య దొర.

ఆ బావిలో నీళ్లున్నాయి—

చిన్నయ్య దొర పొలాలు పచ్చగా నవ్వుతున్నాయి.

"దొరా... నాకొక్కటి సమజ్ గాలె... జెర తవరె సెప్పాలె..." అని అడిగాడు ఈరడు.

"ఏందిరా అది?"

"ఈకర్ సెచ్చన్లు అంటె ఏంది దొరా? మాటకు ముందు నాయకులం తగా మాటె అనబట్టిరి... అంటు రోగం లెక్క అది నాయకులందరి నాల్కలకు అంటుకుంటాండె... జెర ఎందో సెప్పక పోతిరి..."

"అందరెందుకు అంటు(రా... ఆ పదం మాది... మా సొంతం... మా ఇలాఖా..."

"అవుమల్ల... నేను గట్టనే అనుకున్న. ఊర్లె సగం గొడ్డు గోదా మా దొరగోరిది. గట్టనే గిదేందో కాని మా దొరగోరిదే అనుకున్న... ఈకర్ సెచ్చన్లు అంటె ఏంటెయి దొరా కందులా? బ్యాగ పిరము యినై గదా..."

"కందులెందుకైతయిరా గాడ్డీ కొడుకా... ఈకర్ సెక్షన్లంటే తెల్వదా ఈకర్ సెక్షన్లు?"

"గొ(రెలా బాంచెను..."

"ఉహు..."

"ఆ... నాకెర్కె... నాకెర్కె-సమజ్ అయింది."

"ఈకర్ సెచ్చన్లంటె కోళ్లు..."

"నీ అక్క నోర్మూయ్... ఈకర్ సెక్షన్లంటె కోళ్లా! ఎవలన్న వింటె నవ్వుతరు..."

"తెల్వక అడుగుతాన జెర సెప్పరా దుండ్లీ."

"ఈకర్ సెక్షన్లంటె...బలీన వర్గా(లా"

"అంటె ఏంది దొరా?"

"బలీన వర్గాలంటె తెల్వదార? బలీన వర్గాలు—"

"ఊహు... తెల్వది దొరా గులాపోన్ని కొప్పడ కుండ్లీ—"

"బలీన వర్గాలంటె బలం లేనేళ్లురా..."

"అంటె ఆళ్ల మడుసులేనా దొరా!..."

"మన్సులేరా...! ఓట్లేసె మన్సులు—"

"దొరా నీ బాంచెను కాల్మొక్త... నాగ్గిప్పుడు సమజ్ల బట్టింది... ... ఈకర్ సెచ్చన్లంటె మడుసు లేనా!... ఆళ్ల మనూర్లె వున్నరా దొరా?"

"ఎందుకులే(రా... అల్ల దూరంగా గట్టు మీద పోయెటోడు ఎవడు?"

అటువేపు చూశాడు ఈరడు - గడ్డిమోపు మోసుక పోతున్న ఓదెలు కనిపించాడు.

"ఓదెలుగాడు బాంచెను..."

"వాడు ఈకర్ సెక్షనే..."

"గదా తిర్కా... వంగి దండం పెట్టెటోడా ఈకర్ సెచ్చనంటె... అట్లనా... గట్లయితె నేను గూడ ఈకర్ సెచ్చనే గదా దొరా..."

"ఆ... నువ్వు కూడ..."

"దొరా... నేను ఈకర్ సెచ్చనయితె అయితగా వచ్చుగాని... గా ఓదెలు గాడు ఈకర్ సెచ్చను ఎట్లయితడు.

"ఎందుక్కాదురా... వాడు ఈకర్ సెక్షన్ గాడ్డి కొడుకేనాయె..."

"ఈకర్ సేచ్చన్లంటె బలీనులంటిరి... ఆదు సూసిండ్లా ఎట్ల బలంగ వున్నడో ఎద్దు లెక్క..."

"బలమంటె గా బలం కాదురా..."

"మరేంది బాంచెను?..."

"నీకు తెల్వది కాని నోర్మూయిరా..."

"తవరి కాడ గిన్నియేండ్ల బట్టి నౌకరి సేత్తాన... తవరు గింత సెప్తె నాకు గంపంత తెల్వాలె... ఆడ్ని బలీనుడని ఎందుకనాల్నో నాకు సమజయింది దొరా..."

"ఏందిరా నీకు సమజయింది..."

"ఆడికెంత బలం వుంటె ఏంది... పది మంది బలీనుడివిరా అంటె ఆదు బలీనుడినె అనుకుంటడు... ఎవల జోలికి పోడు... వంగి దండం పెడ్తడు... ఆదు ఎద్దు లెక్కుంటె ఏంది ఏనుగు లెక్కుంటె ఏంది... కుక్కిన పేనైపోతడు. ముసల్ది... ఇద్దరు మన్వలు అని మా తాత కత సెప్పెటోడు దొరా... ఆ మన్వలు రాజు ఏనుగుల్ని తోక బట్టి ఆడించిండ్లట... గంత బలం వుండేదట ఆ పోరగాళ్లకు... అది చూసే ముసల్ది ఆళ్ల బలం ఎట్ల హొంచాలన్నని ఇశారించి రోజూ బువ్వపెట్టి బిడ్డలారా... మనం కట్టంల వున్నంరా. మనం ఆధారం లేని పచ్చులంరా... ఇయ్యాల గీ కూడు దొరికింది... రేపు దొరుకుద్దో లేదో... ఏం చేద్దును బిడ్డల్లారా... అని ఏడ్చేదంట... గట్ల, ఆ పోరగాళ్ల దైర్నం డీల

అయిందట... గప్పట్నుంచి గల్లిల రాజుగోరి ఏనుగు కనబడ్తె గజ గజ వొనుక్కుంట దూరంగ నిలబడె వోళ్ళంట. గందుకె గీ ఓదెలు గానసంటోల్లను ఈకర్ సెచ్చన్ అవాలె... ఢీల అయిపోతారు..."

ఈరడి మాటలు చిన్నయ్య దొరకు రుచించలేదు. కోపంతో ఏదో అనబోయేంతలో ఎల్. రావు అక్కడి కొచ్చాడు. అతడు ఆ ప్రాంతంలోని ఏకైక కవి.

"దొరవారికి దండాలు..." అంటూ చేతులు జోడించాడు కవి.


"ఓహ్హో ఎల్లారావా! బాగున్నావా?" అని అడిగాడు చిన్నయ్య దొర.

"బాగానే వున్నాడు కవి. నా పేరు ఎల్లారావు కాదు ఎల్. రావని మనవి..."

"ఏదో రావు లేవయ్యా... ఏదన్నా కవిత్తం చెప్ప వినక చానరోజులయింది.

తనను పొగిడే కవిత్వమేదో కావాలనన్నట్టు మొహం పెట్టాడు చిన్నయ్య దొర...

"దొరగోరు ఈకర్ సెచ్చన్ల నాయకులు గదా... గాదాని మీద సెప్పరాదుండ్లి..." అన్నాడు ఈరడు...



కవి ఆలోచించాడు. మినీ కవిత ఒకటి విని పించాడు......

కొమ్మ మీద కాకి వుంది...
నీళ్ల మీద పడవ వుంది...
వీకర్ సెక్షన్ల మీద దొరకు ప్రేమ వుంది...!

అదేవిటో అర్థంగాకున్నా తనను కవి పొగడుతున్నా డనుకొని మెచ్చుకోలుగా నవ్వేశాడు చిన్నయ్య దొర.

* ** *** ** *

అది చిన్నయ్య దొర దేవిడి.

కుర్చీలో విలాసంగా కూర్చున్నాడు చిన్నయ్య.

ఈరడు అగ్గిపుల్ల వెలిగిస్తే సిగరెట్ ముట్టించు కున్నాడు. హాయిగా ఒక దమ్ము లాగాడు.

"దొరా..." మెల్లిగా అన్నాడు ఈరడు.

"ఊ..."

"ఊల్లె అనుకుంటాండ్లు దొరా..."


"ఏమ్రనా..."

"తవరు చెంబు పార్టీ నుంచి తపేలా పార్టిల చేరిండ్లట కదా..."

"ఊ..."

"దొర నాదో సిన్న అనుమానం...& చెంబు పార్టీల తవర్ని పెజాసేవ చేయనిత్త లేరా?..."

"నీ కెందుకుర లంబ్డి కొడుకా గియన్ని... అసలు




వెంబు పార్టీ ఒగ పార్టేనా... తొత్తునా కొడుకులంత జేరి పార్టిని నాశనం చేసిరి... తపేలా పార్టే ఇప్పుడు ఈకర్ సెక్షన్ల పార్టీ..."

"గట్లనా... మొన్నటిదాంక తపేలా పార్టీ ఒట్టిది... మట్టిది అంటిరి..."

"అప్పుడు ఒట్టిదేరా... ఇప్పుడు గట్టిదయింది. ఎలక్షన్లల్ల గెలుస్తది... ఈకర్ సెక్షన్లను బాగ చేస్తది.

అంతలో సుందరం వచ్చాడు. అతడా ఊరి స్కూల్లో టీచర్..

"నమస్కారం సార్..." చిన్నయ్య దొరకు చేతులు జోడించాడు సుందరం.

చిన్నయ్య దొర తలెత్తి చూసి "నువ్వా పంతులు దాదా... అరేయ్ ఈరిగా పంతులుకు కుర్సి తీసుకు రారా..." అన్నాడు.

ఈరడు కుర్చీ తెచ్చివేశాడు.

సుందరం కూర్చున్నాడు.

"ఆ... ఏం పంతులు ఏమో మా ఇల్లు పావనం చేస్తిరి..." అని అడిగాడు చిన్నయ్య దొర.

"మీరు పెద్దలు... అట్లనకండి దొరగారూ... మీ దర్శనం లేక చాలా రోజులయింది..."

"దొరగోరికి తీర్కలేదండి... ఈకర్ సెక్షన్ల పార్టి కోసురం ఎతుకుతున్నరుండి..."

"గా సమస్యలు ఎప్పుడూ వున్నయే పంతులు. జెర పైకొచ్చి ఈకర్ సెక్షన్లను బాగ చేద్దామనుకుంటె దొంగనా కొడుకులు అణగదొక్కాల్నని చూస్తరు—గా రాజకీయాలన్ని మీ కెందుగ్గాని మీరు శేమంగ వున్నరు గదా... పోరగాళ్లు సరింగ బడికి వొత్తాండ్లా? రాత్రి పూట కూడ బడి నడ్వబట్టివి... ఎందుకు పంతులు గింత కష్టపడ్తవు!... రోజు రోజుకు మీరు అమాయకులై పోతున్నరు..."

"పిల్లలకే కాదు... పెద్దలకూ చదువు అవసరం కదా సార్... గ్రామాలలోని నిరక్షరాస్యత నిర్మూలింప బడేదాక మనకు సామాజిక, ఆర్థిక ప్రగతి లేదండీ... అది గాక గ్రామ ప్రజలకు చదువు రాకపోతే తమరు చేస్తున్న మంచి పనులు వాళ్లకెలా అర్థమవుతాయండి? మొన్న మీరు పంచాయతీ సమితి ప్రెసిడెంట్‌ల మీటింగ్‌లో వీకర్ సెక్షన్లను బాగుచేయడం కోసం రక్తమైనా దారపోస్తానని ఎంతో ఆవేశంగా మాట్లాడారు... ఆ వార్త పెద్ద పెద్ద అక్షరాలతో పేపర్లలో వచ్చింది. జనానికి చదువు వస్తేనె కదండి అవన్నీ చదువుకునేది..."

"అయ్యగోరు ఖర్సుకు ఎనుకాడలేదుండి...ఎంత డబ్బు కావాల్నంటె గంత ఇచ్చి ఎయించిండ్లు..."

"అరేయ్ ఈరిగా నువ్వు నోర్మూసుకో..."

రచయితలకు రచయిత్రి

శ్రీమతి మాలతీచందూర్ రచనలు

| | |
|---|---|
| వంటలు పిండివంటలు | 30-00 |
| అందాలు అలంకారాలు | 15-00 |
| మహిళలకు మధురజీవనం | 7-50 |
| పిల్లల పెంపకం | 20-00 |
| సౌందర్య సాధన | 16-00 |
| ప్రశ్నలు జవాబులు | 15-00 |
| జాబులు జవాబులు | 13-00 |
| వంటలు వార్పులు — ఎం.జయలక్ష్మి | 15-00 |

నవలలు

| | | | |
|---|---|---|---|
| వైశాఖి | 16-50 | కాంచనమృగం | 16-50 |
| మనసులోని మనసు | 25-00 | ఏమిటీ జీవితాలు | 12-00 |
| ఆలోచించు | 9-00 | ఓ మనిషి కథ | 16-00 |

50 రూపాయిలు పైబడి పుస్తకాలు తెప్పించుకునేవారు ముందుగా ఎం.ఓ. చేస్తే పోస్టేజి ఉచితం!

క్వాలిటీ పబ్లిషర్స్, రామమందిరం వీథి, విజయవాడ - 2.

నాగార్జున రెసిడెన్షియల్ స్కూల్
(6 నుండి 10 తరతులు - తెలుగు మీడియం)
రంగానగర్, బెంజి సర్కిల్, విజయవాడ - 10.

* శాస్త్రీయ పద్ధతులలో PG ఉపాధ్యాయులచే శిక్షణ ఇస్తూ రెసిడెన్షియల్ విద్యావిధానములో క్రొత్త ఒరవడులను సృష్టిస్తున్న ఏకైక సంస్థ!

* 1986 సం॥ పదవ తరగతి పరీక్షలలో........ 100% ఫలితాలను సాధించిన సంస్థ. పరీక్షకు హాజరైన విద్యార్థులు 21 ఫస్టుక్లాసులు: 18. సెకండ్ క్లాసులు: 3.

1987వ సం॥ 10వ తరగతి పరీక్షలలో కూడా ఇదే విధమైన ఫలితాలను ఆశిస్తున్నాము. రు.10/- M.O. ద్వారాగాని లేదా నగదుగా చెల్లించి అప్లికేషన్, ప్రాస్పెక్టస్ పొందవచ్చును!

క్లాసులు పునః ప్రారంభం: 8-6-87.

— ప్రిన్సిపాల్

అన్నాడు కోపంగా చిన్నయ్య.

"అలా నాలుగు గ్రామాల జనం తమ ఉపన్యాసాలు చదివినప్పుడే కదా తమ మంచితనం వారికి తెలిసేది... తమరే వారి నాయకులని గుర్తించేది......"

"నిజమే పంతులు... బడితోని గిన్ని మంచి పనులున్నయని తెలిసే ఆనాడు మా ఫాదరు వొద్దన్నా మా ఊళ్లె బడి పెట్టించిన..."

"అలాగే మీ చేతుల మీదుగా మరో మంచిపని చేయించాలని వచ్చాను—"

"ఏం పని? ఏమన్న పైసలు ఖర్చయేది కాదుగదా!" కంగారుగా అడిగాడు చిన్నయ్య—

"కాదు సార్..."

"అయితే చెప్పు..."

"రాత్రిపూట బడికి వచ్చేవాళ్లంతా చందాలిచ్చి ఒక చిన్న లైబ్రరీకి సరిపోయే పుస్తకాలు తెప్పించుకున్నారు— ఆ లైబ్రరీకి తమరు ప్రారంభోత్సవం చేయాలి..."

"అవల్ రైటుగా... జనం బాగా వొస్తున్నరు గదా--

"వస్తారు సార్—"

"సరే పంతులు... ప్రారంభోత్సవం లాంటి మంచి పనులు చేయాల్నంటె మాకు ఈ సిగరెట్ కంటె ఇష్టం... పోదాం పాండి..." అంటూ లేచాడు చిన్నయ్య—

"ఇప్పుడు కాదండి..."

"దొరగోరికి పెజాసేవ చేయాల్నని మా పెద్ద ఏగిరంగ వున్నదుండి..." ఎంతో ఆనందంగా చెప్పాడ ఈరడు—

"ప్రారంభోత్సవం రేపు సాయంకాలం ఆరు గంటలకుంది. ముందుగా మీ అనుమతి తీసుకుందామని వచ్చానండి—" అన్నాడు సుందరం.

"రేపు సాయంత్రికా!... రేపు సాయంత్రికి మాది గోల్ల వాడల రాయి పాతుతం గాదు..." అన్నాడు చిన్నయ్య.

"అవునట సార్... గుడి కట్టిస్తున్నారట కదా..."

"అటెంక అంటె ఎలెచ్చన్లు అయినంక బాంచెను..." ఈరడి నోరు ఊర్కోదు... ఎంత వద్దనుకున్నా ఏదో అనేస్తుంటాడు. దొరగారి చేత తిట్లు తింటుంటాడు. కాని ప్రస్తుతం దొరగారు ఎలక్షన్ల గూర్చి ఆలోచిస్తున్నారు కనక ఈరడి మాటల్ని పట్టించుకోలేదు. తానింకా ఏం చేయబోతున్నారో సుందరంకు చెప్పారు.

"పల్లె పని రొండు కార్ఖానలకు... ఈకర్ సెక్షన్ల కోసం ఇండ్ల కాల్నికి రాళ్లు పాతుదాం అను కుంటాన... రాళ్లు శాన్నే తెప్పించి పెట్టిన..."

"బండెడు బాంచెను... గిట్ల పోంటి ఖర్చులేని పన్లు దబ దబ గావాలె... ఎలెచ్చన్లు దగ్గర బడినయి గదా... దొరగోరు ఎమ్మెల్లేగా నిలబడ్తాండ్లు..." చిన్నయ్య దొర వంక చూస్తూ అన్నాడు ఈరడు...

"అవునట సార్... తమరు వచ్చే ఎలక్షన్లలో ఎం. ఎల్. ఎ. గా పోటీ చేయబోతున్నారని ఉర్లో అనుకుంటు న్నారు..."

"నిజమే పంతులు... ఈకర్ సెక్షన్లను చూస్తాంటె నాగుండె చెరువైతోంది... కంటికి నిద్ర పట్టది... తింటె కూడు సయించది... ఆళ్లను బాగ చేయాల్నని ఒకటే ఇది... తవరు ఎమ్మెల్లె అయి మంతిరైతె గాని ఆళ్ల బాగ్గారు... వచ్చే ఎలక్షన్ల పోటీ చేయిండ్లి అని నా సపోర్టర్లంతా ఒకటే పోరుతున్నరు. ఆళ్ల పోరు పడలేకనే నిలబడ్తాన... మరి మీరంతా నన్ను గెలిపించి ఈకర్ సెక్షన్లకు సేవజేసే అదురుట్టం కలిగించాలి..." అంటూ చేతులు జోడించి ఎన్నికల నవ్వు నవ్వాడు చిన్నయ్య.

"తమరు గాక ఇంకెవరు గెలుస్తారు సార్... వీకర్ సెక్షన్లకు తెలియదా తమరు వారి ప్రియతమ నాయకులని... వారే తమరిని గెలిపించుకుం టారు..." అన్నాడు సుందరం...

"తవరి నోటి వాక్యాన మా దొరగోరు గెల్వాలెగాని మిమ్మల్ని పెద్ద పంతుల్ని చేయరూ..." తమరి తరుపున నేనే వాగ్దానం చేస్తున్నానన్నట్లు చిన్నయ్య దొర వంక చూశాడు ఈరడు.

చిన్నయ్య నవ్వి... అట్లనే ... అట్లనే పంతులు... మిమ్మల్ని ఏదన్న పెద్ద బడికి హెడ్ మాస్టర్ చేయిస్త..." అని హామీ ఇచ్చాడు.

సుందరం మామూలుగా... మొహంలో ఏ భావానికి తావు ఇవ్వకండా, "ఏదో నాకీ ఉద్యోగం చాలు సార్... హెడ్ మాస్టర్న్ కావాలనే కోరిక నాకు లేదు. ఈ ఊరు వొదిలి పట్టణానికి పోవాలనే ఆశ లేదు. రేపు సాయంత్రం లైబ్రరీకి ప్రారంభోత్సవం చేశాక మీరు హరిజన వాడలో శంకుస్థాపనకు పోవచ్చుగా..." అని అడిగాడు...

"అట్లనా..." అని ఆలోచించాడు చిన్నయ్య. "సరే... అట్లనే కానియ్యి పంతులు...... ముందుగాల ప్రారంభోత్సవం చేసినంకనే రాయి పాతడానికి పోత..."

"ధన్యవాదాలు... ఇక వెళ్లొస్తానండి—" లేచి నిల్చొని రెండు చేతులు జోడించాడు సుందరం.

* ** *** ** *

రోజులు దొర్లిపోతున్నాయి......

పంచాయతీ సమితి ప్రెసిడెంటు చిన్నయ్య దొర రాళ్లను పాతి శంకుస్థాపనలు చేస్తూనే వున్నాడు...

రాబోయే అసెంబ్లీ ఎలక్షన్లలో అవి తన విజయానికి పునాది అనుకుంటున్నాడు—

ఒక రోజు... ...

చిన్నయ్య దొర ఒళ్లు పడుతున్నాడు ఈరడు.

చిన్నయ్య మాత్రం కోపంతో మండిపడు తున్నాడు—

"అరె ఈరిగా... మన ఊళ్లె జనానికి ఏం పుట్టిందిరా?" ఎరుపు కళ్లతో భయంకరంగా కనిపిస్తున్న చిన్నయ్య దొర.

"అదె బాంచెను... తవరి కాళ్లకు మొక్కుతనే వున్నరు. తవరు ఎదురైతె పక్కకు తప్పుకుంటనే వున్నరు గాదు..."

"అది సరెరా... రాళ్లు పాతె మీటింగులల్ల అడ్డదిడ్డం

# ఒక గుడిసె కథ

ఈ గుడిసెలోనే
నా ప్రపంచం ఉదయించింది.

ఈ చూరు నుంచి జారిన
మట్టి రంగు వాన చినుకులోనే
నా బొమ్మ నాకు తొలిసారి స్పష్టంగా కనిపించింది.

నామ రూపాలు లేకుండా పోయిన తరువాత కూడా
ఇంకా నాకు కనిపిస్తున్న
ఈ వేపచెట్టు నీడలోనే
నా అక్షరాల పచ్చదనం మొదట నాకు అగుపించింది.

ఈ పంచలో పరుచుకొన్న
నా పుస్తకాల పేజీల మీద
మా కోడిపెట్ట వేసిన రెట్ట చూసే
నేను తొలిసారి రంగుల రహస్యం తెలుసుకొంది

మోకాలి లోతు బురదలో
మా ఇంటి నుంచి రోడ్డు మీదికి నడిచినప్పుడే
నన్ను ఈ లోకం లోతు మొదటిసారి కలవరపెట్టింది

మట్టి గోడల మీద తొలిసారి
చూపుడు వేలితో రాసినప్పుడే
నాకు రాయవలసిన అవసరం తెలిసి వచ్చింది.

ఈ గుడిసెకి కాపలా కన్నె
వెలిగిన గుడ్డి దీపమే
తొలిసారి నన్ను చీకటి బావిలోకి తొంగి చూసేలా
చేసింది.

పొగాకు కంపెనీ సైరన్ మోత విని
నా తల్లి తత్తర పడి లేచినప్పుడు,
ఈ గుడిసెలోనే
నాకు తొలిసారిగా,
కానరాని కన్నీటి సముద్రాలు
ఉప్పొంగుతూ కనిపించాయి.

అప్పుడే నాకు తొలిసారి,
ఈ గుడిసె మీద కప్పిన రెల్లు పోచలు
బరిసెలై పోకూడదా అనిపించింది.

మా అమ్మ తోడు,
అప్పటి నుంచి మా గుడిసె నా కళ్ళకి
ఆయుధాలు పూజలందుకొనే
కారంపూడి వీరుల గుడిలాగే కనిపిస్తుంది!

-దేవిప్రియ

ప్రశ్న లేస్తరేందిరా!''

"ఎవరేత్తరు బాంచెను... ఏసే మల్లన్ని కొట్టించివం గదా......''

"ఏందిరో ఎట్లున్నది ఒళ్లు... ఆన్ని మనం కొట్టించివాంరా? ఆ...''

దొర ఉరిమి చూసేసరికి గజగజ వణికిపోయాడు ఈరడు.

"కాద్దొరా... మన్నించుండ్లి... ఆన్ని ఎవలో కొట్టి కాల్వల పడేసిండ్లు...''

"ఆ...''

సిగరెట్ వెలిగించుకున్నాడు చిన్నయ్య.

"దొరా...''

"ఊ...''

"ఇప్పుడేదన్నా మీటింగ్ వున్నదా...''

"ఔ్రనా... చెంబు పార్టీ లీడర్ వస్తాండు... పెద్ద మీటింగ్ పెట్టాలె... మన బలం చూపించాలె...''

"అదేంది దొరా... నిన్నటి దాంక తవరు తపేల పార్టిల వుంటిరి... తెల్లారేసరికి చెంబుల దూకివారు!''

"ఆ... తపాలా పార్టీ ఒక పార్టార? తూర్పు పడమట తెల్వని తొత్తుగాళ్లంతా చేరిండ్లు ఆ పార్టిల......''

"గసోంటి పార్టిల వుండి తవరు ఈకర్ పెచ్చన్ల సేవ ఎట్ల సేత్తరు దొరా... చెంబుల దూకి మంచిపని చేసిండ్లు... ఇగ ఈకర్ పెచ్చన్ల సేవ బగ్గ సేత్తరా?''

"ఆ ఆ... మొదాలు మీటింగ్ పెట్టాలె కాదుర...

త్వరలో జ్యోతి కామిక్స్‌లో

'పరమ లవ్' కామిక్స్

## 'నా మొగుడు! నా పెళ్ళాం!'

కథ: పావని, బొమ్మలు: నాని

చెంబు పార్టీ బలమెంతో చూసి నాకు ఎతిరేకంగా పోటీచేసె ఒక్కొక్క బాసుటర్ కొడుకు గుండె పగిలిపోవాలె...''

"మీటింగు పెట్టుండ్లి దొరా... బొ్రడాయి కాడ శానమంది జనమే పడ్తరు గదా...''

"మన ఊళ్లెనా!... ఇయ్యాల రేపు మన ఊరి దొంగ నాకొడుకులకు బలిసిందిరా... మీటింగ్‌లకు రారు... ఒగ ప్రారంభోత్సవానికి రారు... ఈసారి శానా పెద్ద లీడర్ వస్తాండు. మీటింగ్‌కు శానామంది జనం కావాలె...''

"మంది కరువా దొరా మన దేశంల... మన ఊరోళ్లు కాకపోతె పక్క ఊరోళ్లను తెద్దాం...'' సలహా యిచ్చాడు ఈరడు.

"అట్లనా!...'' చిన్నయ్య మొహం ఒంటరి ఆడపిల్లను చూసిన పోలీసు మొహంలా వెలిగిపోయింది.

"మీరు ఊ అనుండ్లి దొరా... లారీల కొద్ది తెత్త జనాన్ని... అయితె దానికొ్కంత ఖర్చు అవుద్దిమరి... మీకోం ఖర్చు గాని రాళ్లు పాతె పనులు గావాల్నాయే...''

"నీ అవ్వ ఖర్చుదేందిరా... ఇయ్యాల పోతది... రేపు వొత్తది... గిటువంటి పనికాడ ఖర్చుకు భయపడ్తాంర... మనకు మంది కావాలె... మన మీటింగ్‌ల కూసోడానికి జాగలేక జనం ఒగరి మీద ఒగరు నిల్సోవాలె. గంత మంది జనం కావాలె...''

"గట్లయితె రొండు లారీలు ఇప్పించుండ్లి... ఊర్లెంబడి పడి మందిని తోలుకొత్త—''

తోలుకొస్తవు సరె గాని... జెర మంచి మంచోళ్లను చూసి తోలుక రావాలె...''

"మంచి మంచోళ్లంటె ఎట్లాంటోళ్లు బాంచెను! నోరు లేనోళ్లను చెవులున్నోళ్లను తెత్తెసరె గదా...''

"ఆ... జెర చేతులున్నోళ్లను గూడ సూడు... చప్పట్లు కొట్టాలె...''

"అంగో... చప్పట్లంటె ఎక్కువ ఖర్చయిద్ది— ఉత్త మీటింగు ఇనడానికి వొత్తె ఒగ రేటు...... చప్పట్లు కొట్టేదానికి ఇంకో రేటు వున్నాది దొరా...

"సరే... చప్పట్లు కొట్టే రేటెంబడే తొలుకురా.... గుమాస్త నడిగి పైసలు కొంటబో...'' అని చెప్పాడు చిన్నయ్య దొర.

(మిగతా పైవారం)

